WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

4-1-2026





## ఘనంగా క్రీడోత్సవాలు ఆరంభం

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో నాలుగు రోజుల పాటు జరగబోయే విశ్వ విద్యాలయ స్థాయి క్రీడా పోటీలకు శని వారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై క్రీడలను ప్రారంభించారు.

03



08

## మంచు కురిసిన వేళ

భద్రాద్రి జిల్లా కేంద్రంలో శనివారం పొగ మంచు చుట్టుముట్టడంతో కొత్తగూడెం పట్టణం కాశ్మీర్ను తలపించింది. తెల్లవారు జాము నుండి మం చు కురిసి ఉదయం 8:30 గంటల తర్వాత తెరి పించింది. గత రెండు రోజుల నుంచి పట్టణంలో మంచు విపరీతంగా కురుస్తోంది.





09

## ఏసీబీ వలలో ఫారెస్ట్ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఉన్న తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్(టీఎఫ్ఎసీ) కార్యాలయంలో పనిచేస్తున్న ఫారెస్ట్ అధికారులు ఏసీబీ ట్రాప్ లో చిక్కుకున్నారు. ఈ శాఖలో విధులు నిర్వహిస్తున్న తాడి రాజేందర్ కుమార్, తాటి శ్రావణిలు జామాయిల్ కర్ర కోత విషయంలో ఒక కాంట్రాక్టర్ ను లంచంను డిమాండ్ చేశారు. దీంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.



10

## ఛత్తీస్‌గఢ్ బస్తర్లో భారీ ఎన్కౌంటర్

ఛత్తీస్ గడ్ బస్తర్ ప్రాంతంలో సుకుమా జిల్లా కిష్టారం లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది కొంటా కిష్టారం అడవుల్లో జరిగిన ఈ ఎన్కౌంటర్లో భద్రతాబలగాలకు మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు జరిగాయి.

# యూరియా.. ఉందయా

**స్టాక్ పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు**

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ లభ్యం

### రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు



ఖమ్మం జిల్లాలో 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఏలాంటి అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ , చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. జిల్లాలో యూరి యా సమృద్ధిగా ఉందని, రైతులు అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు.



ఖమ్మం/చింతకాని,మహా

08

# శిధిలవస్థలో నర్సాపురం గ్రామపంచాయతీ భవనం

- భయాందోళనలో జిపి నూతన పాలకవర్గంక
- మ్యూనిటీ హాలులో తాత్కాలికంగా విధులు నిర్వహణ
- నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని వినతి





**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామపంచాయతీ కార్యాలయ భవనం శిధిలవస్థకు చేరింది. వర్షాకాలం కురవడంతోపాటు, లోపలి పక్క స్లాబ్ పెచ్చులు ఊడి పడుతూ ఎప్పుడు కూలుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. భయాందోళన చెందిన కార్యాలయ సిబ్బంది, జిపి నూతన పాలకవర్గం సభ్యులు పక్కనే ఉన్న కమ్యూనిటీ హాలులో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ ఏర్పడ నాటినుండి నేటి వరకు గ్రామంలో ప్రత్యేకంగా పంచాయతీ కార్యాలయం నిర్మాణం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. సుమారు 60 సంవత్సరాల క్రితం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని, గ్రామపంచాయతీ కార్యాలయంగా మార్చారని అన్నారు. అది నేడు శిధిలవస్థకు చేరి ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ విషయంపై నూతన సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి పంచాయితీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని పాలకమండలి సభ్యులతోపాటు, గ్రామస్తులు కోరుతున్నారు.








## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్


**భద్రాచలం మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 4.30 గంటల నుండి 7.30 గంటల వరకు మూడు గంటల పాటు భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏ ఏం సి కాలనీ,డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు.ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ బృందాలు కూడా పాల్గొన్నాయి.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 270 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలను,06 ఆటోలను,ఒక ట్రాలీను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కాలనీల్లో నివసించే స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట,వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా, జూదం, కోడిపందాలు, బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు.తమ కాలనీ ల్లోకి కొత్తగా ఎవరైనా వ్యక్తులు అద్దెకు వస్తే,ఇంటి యజమానులు వారి ఆధార్ కార్డు,చిరునామాలను సేకరించి పెట్టుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.విపత్కర సమ యాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు.

## రేగా కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసిన మహంకాళి రామారావు, కనకాచారి

**బూర్గంపహాడ్ మహా:** పినపాక మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ని మణుగూరు క్యాంప్ ఆఫీస్‌లో శనివారం ఉప సర్పంచ్‌ల జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేగా కాంతా రావుని పూల బొకేతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య ప్రసాదాన్ని అంద జేశారు. ఈ భేటీలో నూతన సంవత్సరంలో ప్రజాసేవ కార్యక్రమాలు బలోపేతం చేయాలన్న అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. సాగాలని ఆయన తెలిపారు.



## మద్యం ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి



**మణుగూరు టౌన్(అశ్వాపురం) ,మహా:** మద్యం ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి  అశ్వాపురం మండలబీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులుకోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేశారు. అశ్వాపురం మండలంలో  అధిక ధరలకు మద్యం అమ్ముతున్న ఎక్సైజ్ శాఖ పట్టించు కోవడం లేదన్నారు .వైన్స్ షాపులలో దొరకని బ్రాండ్స్ సిండికేట్ లో అందుబాటులో ఉంటూ అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతూ.. సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి సిండికేట్లను మూసివేసి వైన్ షాపుల్లో అన్ని రకమైన బ్రాండ్లు ఎమ్మార్పీ ధరలకే మద్యం ప్రియులకు అందించాలని డిమాండ్ చేశారు..లేనియెడల సంబంధిత ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఎదుట ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

Follow: @ANNTELUGU
4-1-2026
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# దట్టమైన పొగ మంచుతో వణుకుతున్న పల్లెలు

**జూలూరుపాడు, మహా:** సహజంగా చలికాలం పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన రాత్రి సమయంలో చలి తీవ్రత పెరుగుతుంది. దానికి దట్టమైన పొగ మంచు తోడైతే ఇంకేముంది ముసలి ముతక, చిన్న పెద్ద, పట్నం, పల్లె ప్రజలందరూ ముసుగు లేసి, గజగజ వనకాల్సిందే ప్రస్తుతం జూలూరుపాడు మండల వ్యాప్తంగా అదే పరిస్థితి నెలకొని ఉంది. గత మూడు రోజులుగా దట్టమైన పొగ మంచు, చలి తీవ్రతతో మండల వ్యాప్తంగా పల్లెలన్నీ వనికి పోతున్నాయి. ఉదయం 10 దాటిన పొగ మంచు తెరలు వీడడం లేదు, ఐదు మీటర్ల దూరం మినహా ఏమి కనిపించని పరిస్థితి నెలకొంది. మంచు దుప్పటి పరచుకోవడం వలన గ్రామాలలో ప్రజలు ఇండ్లను వీడి బయటకు రావడం లేదు. మరోపక్క దట్టమైన పొగ మంచువలన దారి సరిగా కనిపించక, ఎదురుగా ఏమొస్తుందో తెలియక వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి ఎన్ని రోజులు కొనసాగుతుందో వేచి చూడాల్సి ఉంది.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**సత్తుపల్లి, మహా:** సీపీఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు జాజిరి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి సామాజిక విప్లవ కారిణి, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. మన దేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నత మహిళ, రచయిత్రి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనంద రావు, కువ్వారపు లక్ష్మణ్ రావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి కొలి కపోగు సర్వేశ్వరరావు, ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణ వేణి, మిట్టపల్లి నాగమణి, రజని తదితరులు పాల్గొన్నారు.

## కామాంధుడి పై ఫోక్సో కేసు..తల్లిదండ్రుల ఫిర్యాదు

**దమ్మపేట ,మహా:** అభంశుభం ఎరుగని ఓ చిన్నారి పై కామాంధుడి కన్ను పడింది. వావి వరుసలతో పని లేకుండా సభ్యసమాజం సిగ్గుతో తల దించుకొనేలా ఓ తండ్రి వయస్సున్న కామాంధుడు కామంతో కళ్ళుమూసుకుపోయి దురాఘతానికి యత్నించిన ఘటన దమ్మపేట మండలంలో చోటు చేసుకుంది. తల్లిదండ్రులకు విషయం తెలియగానే పోలీసులను ఆశ్రయించారు. చాక చక్యంగా అన్ని వివరాలను తెలుసుకున్న తర్వాతే కేసునమోదు చేసారు. పోలీసు యస్సై .సాయికిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఓ పాఠశాల లో ఏడవ తరగతి చదువు చున్న మైనర్ బాలికపై అఘాయిత్యానికి యత్నించిన క్రమంలో దొరికిపోయిన ప్రబుద్ధుడు కటకటాలపాలయ్యాడు.ఆ బాలికకు దగ్గర బంధువుగా ఉన్న ఓ వ్యక్తి పాఠశాల దగ్గరకు వెళ్ళి బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ,ఆ చిన్నారి తల్లిదండ్రులకు విషయం తెలిసి ,పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా క్రీడోత్సవాలు ఆరంభం

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో నాలుగు రోజుల పాటు జరగబోయే విశ్వవిద్యాలయ స్థాయి క్రీడా పోటీలకు శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై క్రీడలను ప్రారంభించారు.ప్రారంభోత్సవానికి గౌరవ అతిథిగా విద్యార్థుల వ్యవహారాల విభాగాధిపతి డాక్టర్ చల్లా వేణుగోపాల రెడ్డి పాల్గొన్నారు. యూనివర్సిటీ పర్యవేక్షకుడిగా డాక్టర్ ఎస్ మధుసూధన రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... వ్యవసాయం శక్తివంతమైన, అత్యంత ముఖ్యమైన వృత్తి అని, సాంకేతికతతో కలిసి త్వరలోనే వ్యవసాయ రంగంలో విశాలమైన మార్పులు చోటుచేసుకుంటాయని చెప్పారు.సాధారణ రైతు నిజమైన ఐఏఎస్ ఇండియన్ అగ్రికల్చరల్ సర్వీస్ అధికారి లాంటివాడేనని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని, పాల్గొనడమే ముఖ్యం. ఒకరినొకరు నేర్చుకునే అవకాశంగా ఈ క్రీడలను చూడాలని సూచించారు.డాక్టర్ వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి అభివృద్ధి చెందుతాయని, విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయికి చేర్చే బాధ్యత విద్యార్థుల దేనని అన్నారు.నాలుగు రోజులపాటు జరిగే ఈ పోటీల పూర్తివివరాలను యూనివర్సిటీ పర్యవేక్షకుడు డాక్టర్ మధుసూధన రెడ్డి నివేదించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని 13 కళాశాలల నుంచి మొత్తం 467 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్, విద్యార్థుల కార్యకలాపాల ఇంచార్జ్ డాక్టర్ ఎం. రామ్ ప్రసాద్ సమన్వయం చేశారు.





# కమ్యూనిజం అజరామరం

- పదవులకంటే ప్రజలే ముఖ్యం
- ఆర్ఎస్ఎస్, జనసంఘ్ఏనాడైనా ప్రజల కోసం పని చేశాయా?
- అసెంబ్లీకి రానివారు రాజీనామా చేయాలి
- ఆ 5 గ్రామ పంచాయితీలను తెలంగాణలో కలపండి
- శత వసంత ముగింపు సభను జయ ప్రదం చేద్దాం: సిపిఐ నేత నారాయణ

**చర్ల, మహా:** ఈ వందేళ్ల సుదీర్ఘ పయాణంలో పార్టీ ఎన్నోఒడిదుడుకులను చవిచూసిందని, రానున్న నవయుగం కూడా అజరామరమే అని, పదవులకంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ పార్టీ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డా.కే నారాయణ అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను చర్ల మండల కేంద్రం లో సిపిఐ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి వేలాది మందితో డప్పు వాయిద్యాలు కొమ్ము నృత్యాల నడుమ సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వతంత్రాని కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారత వని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. ఆర్ ఎస్ ఎస్, జన సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏమైనా చేశాయా అని ప్రశ్నినించారు. దేశ ఐక్యత కోసం పాటు పడేది కమ్యూనిస్టులే అన్నారు. కమ్యూనిస్టులను నేడు అనేకమంది విమర్శిస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్ము వేసిన చందంగానే ఉంటుందని చెప్పారు. త్వరలో



జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలుమూలల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలాలని పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీ కుమారి, వీషంశెట్టి పూర్ణచంద్రరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయుమ్, అడ్డగర్ల తాతాజీ, నూప తిరుపతి, పోతయ్య, పాల్వంచ రామారావు, కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ నాని పల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, పాలెం సత్యనారాయణ, ఎస్.కె జాకీర్, కాకర్ల అన్నపూర్ణ, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోడిరెక్క రాజా రావు, సర్పంచ్లు నూపా సునీత, శ్యామల తిరుపతి రావు, ఉప సర్పంచ్ లు తది తరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, మహా:** అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరట్లగూడెం సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి సూచించారు. మండలం లోని కోరట్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ వలన గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కు అనేక సేవలు అందుతున్నట్లు తెలిపారు. చిన్నారులు కేంద్రాలలోనే అన్ని నేర్చుకునేలా బోధన అందిస్తున్నారని అన్నారు. పూర్వ విద్యతోనే ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ బచ్చలకూరి నిర్మల ఉప సర్పంచ్ వెంకటరావమ్మ: బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్ నిర్మల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం ను ఘనంగా సన్మానించారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**నేలకొండపల్లి, మహా:** మండల కేంద్రంలో శనివారం వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించారు.టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యంఈవో బీ.చలపతిరావు చేతుల మీదుగా క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పద్మ, అరవింద్, జ్యోతి, తొర్తి గురవయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పీఆర్టీయూ ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంఈవో చలపతిరావు, సంఘం ప్రతినిధులు టీ.సురేష్, షేక్ రేహానా, భవాని, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. .<

## సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరంకు ఆదర్శం

**నేలకొండపల్లి, మహా:** ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే నేటి తరం కు ఆదర్శమని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. యూటీఎఫ్, పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా యంఈవో మాట్లాడారు... సావిత్రిబాయి పూలే జీవితం తెలుసుకోవాలని అన్నారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తొర్తి సురేష్. టి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



బూర్గంపహాడ్ మహా: బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడిపందాల స్థావరంపై దాడి చేసి 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు.విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు,08 సెల్ ఫోన్లు,08 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను,12 కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వివరాలను తెలిపారు.పట్టుబడిన నిందితులను బూర్గంపాడు పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా పేకాట, కోడిపందాలు, బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం



పినపాక, మహా: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు డ్రైవర్లతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ లు మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు చేపడతామన్నారు. త్రాగి డ్రైవింగ్ చేస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రయివేట్ బస్సుల ఫిట్ నెస్ ను ఎప్పటికప్పుడు కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని పాఠశాల యజమాన్యాలకు సూచించారు. పది నిమిషాలు ఆలస్యమైనా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు సూచనలు తీసుకుంటూ డ్రైవింగ్ చేయాలని కోరారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమని డ్రైవింగ్ సమయంలో ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ ని ఆఫ్ లో పెట్టాలని అన్నారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల యజమాన్యం, డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, మేకప్ కిట్ల, పంపిణ



పినపాక,మహా: పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలోని ఎంపీపీయస్ పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, మేకప్ బ్రష్ కిట్లు పంపిణీ చేసిన పినపాక మండల ఎంపీఓ వెంకటేశ్వరరావు,ఈ కార్యక్రమంలోఅయన మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పెద్దలను గౌరవిస్తూ ఆదర్శ విద్యార్థులుగా మారాలని సూచించారు. సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అవమానాలు, దాడులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల విద్య కోసం పాఠశాలలు స్థాపించి, సమాజ చైతన్యం కోసం జీవితాన్ని అర్పించిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. “ఇక్కడి ప్రజలే నా పిల్లలు” అనే భావనతో ఆమె జీవితాంతం విద్యా వ్యాప్తి కోసం పని చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీయస్ పాఠశాల హెడ్మాస్టర్ ఏ. హరి, జిల్లా వ్యవసాయ శాఖ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు సత్రపల్లి సాంబశివరావు, ఉపాధ్యాయులు ఎల్. రవి,గ్రామస్తులు సత్రపల్లి సారయ్య, పినపాక మండలం పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## 50 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



పినపాక, మహా: మండల పరిధిసింగిరెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ కొరసా రామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు యాభై కుటుంబాలు శనివారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారికి బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేగా మాట్లాడారు. అబద్ధపు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను అన్ని విధాల నట్టేట ముంచిందని, ముఖ్యంగా రైతు సంక్షేమాన్ని విడనాడి రైతుల నడ్డి విరిసిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పార్టీ నాయకులు భవాని శంకర్, కిషోర్, కొండేరు రాము పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే లక్ష్యలు ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతీ ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు. నేటి యువతి యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, భూక్యా కవిత, నీలా, ఇస్లావత్ భారతి తదితరులు పాల్గొన్నారు.



## మోతెగడ్డ ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు కృషి



బూర్గంపహాడ్ మహా: బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రడి ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. బూర్గంపాడు సొసైటీ మాజీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావుతో కలిసి వీరభద్రుడి ఆలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. గతేడాది వరదలకు కూలిపోయిన గోడ నిర్మాణంతో పాటు కళ్యాణ మండపం నిర్మాణం. చేపడతామని తెలిపారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి వివిధ పనులు చేసినట్లు వివరించారు. ధ్వజస్తంభం నిర్మాణంతో పాటు స్వామి వారికి ఆభరణాలు బహుకరించినట్లు తెలిపారు. ఈ శివరాత్రి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తన కుమారులు ప్రవాస భారతీయులు డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, కుమార్తె డాక్టర్ గొట్టిపాటి అనితారాణి ల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుదే కృష్ణ స్థానికులు ఐతరాజు సీతారామరాజు, సతీష్ ఆలయ అర్చకులు వీరబ్రహ్మేంద్రస్వామి పాల్గొన్నారు.

# అబలలకు అక్షరాయుధాన్ని అందించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే

## మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** అబలలకు అక్షర ఆయుధాన్ని అందించిన దీరవనిత సావిత్రిబాయి పూలే అని పదో వార్డు మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ కొనియాడారు. శనివారం జాతీయ మహిళా టీచర్స్ డే సందర్భంగా రామవరం 16వ డివిజన్లో అంగన్వాడి సెంటర్లోని టీచర్లను కలుసుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్లో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి ఆమె మాట్లాడుతూసావిత్రిబాయి పూలే ఆమె ఒక ఉపాధ్యాయురాలి గానే కాక అంటరానితనం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఆమె తన భర్తతో కలిసి స్త్రీ విద్యను ప్రోత్సహించి సమాజంలో స్త్రీలకు గౌరవాన్ని పెంపొం దించిందని కొనియాడారు. నేటి సమాజంలో ఆమె ఇచ్చిన విజ్ఞానం అక్షర ఆయుధం అజ్ఞానాన్ని తుంచిందని అన్నారు. ఒక మహిళా టీచర్ గానే కాకుండా అమ్మలా లాలించి ఆశయాలను రగిలించి మన గమ్యాన్ని చూపించే ఓ మహిళా మూర్తిగా ఈరోజు కీర్తింప పడుతుందని అన్నారు. ఒక మహిళ ఇంట్లో పిల్లల్ని చూసుకుం టూనే స్కూల్లో వందలా దిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం అనేది సామాన్యమైన విషయం కాదు అన్నారు. సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటే నేడు మనం చూస్తున్న ఈ మహిళా శక్తి ఎంత గొప్పదో అర్థమవుతుందని అన్నారు. నేడు మన మందరం ఇక్కడ నిలబడి మాట్లాడుతు న్నామంటే అది ఆమె పెట్టిన అక్షర బిక్ష అని అన్నారు. ఆమె ఆరోజు పేడ విసిరిన వారిని భరించి అక్షరాలను మనకు అందించిందని అందుకే ఆమె ప్రతి మహిళా ఉపాధ్యాయురాలికి స్ఫూర్తి ప్రదాత అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎన్ సరోజ, డి.నిలవేణి, ఆయా కౌసల్య, సరిత, అంగన్వాడి పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మంద కృష్ణ మాదిగ





**నేలకొండపల్లి, మహా:** ఓ శునకం ను వాహనాలు డీకొట్టటంతో గాయపడి రోడ్డు పై ఆచేతనంగా పడి ఉండటాన్ని గమనించిన మంద కృష్ణ మాదిగ మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ మానవత్వం చాటుకున్నారు. ఖమ్మం నుంచి సూర్యాపేట జిల్లా లోని హుజుర్నగర్ కు శనివారం నేలకొండపల్లి మీదుగా వెళ్తున్నారు. మార్గమధ్యలో నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం సమీపంలోని జాతీయ రహదారి వద్ద కు రాగానే ప్రమాదం కు గురైన ఓ శునకం నడి రోడ్డు పై పడి ఉంది. కానీ ఎవరూ పట్టించుకోకుండా దారిన వెళ్తున్నారు. మంద కృష్ణ మాదిగ దెబ్బతిన్న శునకం ను గమనించి వాహనం ను ఆపి శునకం దగ్గర కు వెళ్లి దానిని రోడ్డు పక్కకు తీసి తన దగ్గర ఉన్న శాలువ పై పడుకోబెట్టారు. తన దగ్గర ఉన్న ఆహారం ను అందించారు. అనంతరం ఫోన్ లో స్థానిక పశు వైద్యాధికారులకు విషయం ను వివరించారు. శునకం కు వైద్య సేవలు అందించాలని సూచించారు. శునకం పట్ల మానవత్వం చూపిన మంద కృష్ణమాదిగ ను పలువురు అభినందించారు.

# ఘనంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమె చిత్రపటానికి పూలమాల లేసి పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని కొనియారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా వారు విశ్వసించారని తెలిపారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
4-1-2026
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ దయానంద్ జన్మదిన వేడుకలు



**తల్లాడ, మహా:**– తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్తం మద్దిరామయ్య, అయినాల నరసింహారావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, షేక్ జానీ పాషా యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సావిత్రిబాయి 195 జయంతి వేడుకలు



**ఖమ్మం,మహా:** టేకులపల్లి గురుకుల మహిళా హాస్టల్ నందు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించినారు . ఆనాడు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులుగా ప్రారంభమై ఎన్నో అవమానాలు నిందలు ఇబ్బందులు ఎదుర్కొని చదువు పైన తనకు ఉన్న మక్కువను తన భర్త అయిన జ్యోతిరావు పూలే తో పంచుకోవడం ద్వారా తన భర్త కూడా తనకు అన్ని విధాలుగా అండదండలు ఉండి చదివించి ఉపాధ్యాయులుగా నిలబెట్టినందుకు ఈనాడు ఎంతోమంది మహిళలు ఉన్నతమైన ఉద్యోగాలు రాజకీయాలు స్వయం ఉపాధి పనుల్లో చైతన్యవంతమై ముందుకు వస్తున్నారు . అంటే ఈ ఘనత సావిత్రిబాయి పూలే దే అని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోట లోకేష్ అన్నారు . ప్రతి విద్యార్థిని లు మీ యొక్క తల్లిదండ్రుల కష్టం వారు బతుకుతున్న విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ఉన్నతమైన చదువులో చదువుతూ ఎత్తైన శిఖరం లా ఎదగాలి సూచించారు . మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు వారికీ మద్దతుగా ఆనాటి నుండి ఈనాటి వరకు అన్ని ప్రభుత్వాలు 33 శాతం రిజర్వేషన్ మహిళా కోటాగా ఏర్పాటు చేసినారు . కావున ప్రతి ఒక్క విద్యార్థిని కూడా ఉన్నతమైన చదువులు చదవాలి అని పెద్దపెద్ద ఉద్యోగాలలో స్థిరపడి మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు మీరు ఉంటున్న ఏరియాకు మంచి పేరు తీసుకురావాలి అని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకాల విజయ కుమారి , ఖమ్మం జిల్లా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజు , కమిటీ కార్యదర్శి కొల్లి వర్మ , ట్రెజరర్ దర్శి కిరణ్ , నరసింహారావు , చాందు , మధులత పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలతో ఘనంగా వేడుకలు

### బైక్ ర్యాలీ నిర్వహించి అభిమానం చాటుకున్న యువత





**సత్తుపల్లి, మహా:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం సత్తుపల్లి పట్టణంలోని రాణి ఫంక్షన్ హాల్లో అంబరాన్ని తాకేలా ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంతో పట్టణం కిక్కిరిసిపోయింది.అభిమాన నాయకుడు దయానంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. సుమారు 500 మంది రక్తదానం చేసి అభిమానం చాటుకున్నారు. యాచకులకు, కూలీలకు అల్పాహారం అందించడంతో పాటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిపి దాదాపు 5,000 మందికి మహా అన్నదానం నిర్వహించారు.అభిమానుల అభినందనల వెల్లువతో వేడుక ప్రాంగణం సందడిగా మారింది. జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే దంపతులు తడిసిముద్దై అభిమానుల ప్రేమను స్వీకరించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన అభిమానులు పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ నుంచి పాత సెంటర్ మీదుగా రాణి సెలబ్రేషన్స్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ ఐక్యతను చాటిన ఈ వేడుకలు సత్తుపల్లి చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా జరిగాయని స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలకు పెట్టిందే పేరు




**మహా, నేలకొండపల్లి (మధిర):** ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలకు పెట్టిందే పేరు సీపీఎం పార్టీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ఫైర్ అయ్యారు.మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క ను ఎంత దిగజార్చాలని చూసినా అంతకు అంత ఎదుగుతాడు అని అన్నారు.రాష్ట్రంలోనే భట్టి విక్రమార్కకు శాంతి కాముకుడు అనే పేరు ఉంది,భట్టి విక్రమార్క ఆ ప్రజాస్వామికంగా హింసఆత్మకంగా వ్యవహరించిన వ్యక్తి కాదు అని హితవు పలికారు.శాంతియుతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్న మహోన్నతమైన వ్యక్తి భట్టి విక్రమార్క అని,రాష్ట్రానికే ఉపముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధికి దిక్సూచిగా ఉన్న భట్టి విక్రమార్కపై ఈ విధంగా మాట్లాడటం సీపీఎం పార్టీ కి సరైన పద్ధతి కాదు అని అన్నారు.గతంలో సిపిఎం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో దిమ్మెలు ఉండేవని వాటితో హత్యలు జరిగేవి..మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో పెళ్లికి పిల్లలను ఇవ్వాలంటేనే ఆనాడు భయపడే పరిస్థితి ఉంది ని గుర్తు చేశారు.నేడు మధిర నియోజకవర్గం అంతా అభివృద్ధి తో ముందుకు పోతుంది అని అన్నారు.ఆ రోజుల్లో రాత్రిపూట బస్సు దిగి గ్రామాలకు వెళ్లాలంటే ప్రజల భయపడేవారు కానీ నేడు ఆ పరిస్థితి లేదు అని అన్నారు. మధిరనియోజకవర్గానికి భట్టి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి విద్యా వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని,ఇప్పటికైనా సిపిఎం పార్టీ వాళ్లు ఆలోచించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్, తన్నేరు రామకృష్ణ, మునుగోటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# మంచు కురిసిన వేళ

* కాశ్మీర్ ను తలపించిన కొత్తగూడెం
* పట్టణాన్ని చుట్టుముట్టిన పొగ మంచు
* ఇబ్బంది పడ్డ వాహనదారులు ప్రజలు
* మరో రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిక







**భద్రాద్రి బ్యూరో:** భద్రాద్రి జిల్లా కేంద్రంలో శనివారం పొగ మంచు చుట్టుముట్టడంతో కొత్తగూడెం పట్టణం కాశ్మీర్ ను తలపించింది. తెల్లవారుజాము నుండి మంచు కురిసి ఉదయం 8:30 గంటల తర్వాత తెరిపించింది. గత రెండు రోజుల నుంచి పట్టణంలో మంచు విపరీతంగా కురుస్తోంది. మంచు కారణంగా ప్రతి వాహనదారుడు నెమ్మదిగా నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ముందు వెళ్లే వారు వాహనాల లైట్లు వేసుకొని ప్రయాణించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పొగమంచు దట్టంగా కురియడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రానున్న రెండు మూడు రోజులు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలతో పాటు ఏజెన్సీ ప్రాంతవాసులు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# మహిళాభ్యున్నతికి సావిత్రిబాయి కృషి మరువలేనిది

## చదువు అవసరాన్ని చాటి చెప్పిన సావిత్రిబాయి పూలే

**కారేపల్లి, మహా :** దేశంలో మహిళ అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ,చదువు అవసరాన్ని చాటి చెప్పిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి అని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సావిత్రిబాయి పూలే 195 జయంతిని శనివారం కారేపల్లి మండలం మాణిక్యారం లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు విద్యా నేర్పి మొదటి బడి పంతులమ్మ సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్య నేర్చుకోవడం వల్ల సమాజ రుగ్మతలు రూపుమాపటానికి ద్రోహదం చేస్తుందన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మహిళల పై పెరుగుతున్న వేధింపులు హింస అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా డివిజన్ కమిటీ సభ్యురాలు మేకల స్వరూప రాణి, గ్రామ పంచాయతీ



మూడవ వార్డు అజ్మీర జ్యోతి, ఐద్వా నాయకురాలు వల్లపు వీరమ్మ. రేపాకుల సుగుణమ్మ, కొండబోయిన రమ్య, అజ్మీర విజయ, చిత్తారు రమాదేవి, గోసుల పుల్లమ్మ, పోతర్ల సునీత, కుర్ర మౌనిక, దొడ్డ ప్రమీల, గుగులోత్ రుక్మ, భవాని, నాగమణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా.. ఉందయా

**ఖమ్మం/చింతకాని,మహా :** ఖమ్మం జిల్లాలో 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఏలాంటి అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ , చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, రైతులు అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 9,736 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 900 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 663 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న సి ఆర్ పి స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రతి 2వేల ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, రైతులు అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒక రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైనయూరియా తప్పకుండా ఇస్తామని దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు.*ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి. పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర, చింతకాని తహసీల్దారు బాజ్జీ ప్రసాద్, నాగులవంచ ప్యాక్స్ సిఇఓ యాలముడి శ్రీనివాసరావు, మండల విస్తరణ ఆధికారి దారగాని కల్యాణి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డి పోటీలకు రిజిస్ట్రేషన్ పూర్తి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుండి 69వ జాతీయ కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడు తున్న ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు అండర్-17 బాలుర విభాగంలో నిర్వహించబడనున్నాయని మొత్తం 33 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బిహార్, అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ డియూ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్), నవోదయ విద్యాలయ సమితి(ఎన్ వి ఎస్), సీబీఎస్ఈ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్, సీఐఎస్సీఈ (ఐ సి ఎస్ ఈ), విద్యాభారతి వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు కూడా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు నుంచి 6 నుంచి 12 మంది క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని కలెక్టర్ తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో సిపిఎం మహిళా సంఘం ఆధ్వర్యంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 94 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం కార్యదర్శి పేరసాని లత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మహిళా సంఘం నాయకులు దొడ్డపిన్ని నారాయణమ్మ, యల్లంకి లక్ష్మి, సూదా తులసమ్మ, రాధా, విజయమ్మ, చెరుకుమల్లి జ్యోతి, పేరసాని పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక వైద్య ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే రేగా
# రూ.10 వేల సాయం



**పినపాక, మహా:** మండల పరిధి కొత్తూరు కాలనీ కి చెందిన గిరిజన మహిళ సోయం రేణుక ప్రమాదవశాత్తు చలిమంట నెగడి అంటుకోవడం తో తీవ్రంగా గాయపడింది.ఈ నేపథ్యంలో శనివారం మండల పర్యటన కు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రేణుక ను పరామర్శించారు. ఆమెకు వైద్య ఖర్చు నిమిత్తం రూ పదివేల ఆర్థిక సాయం అందించారు. అలాగే భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మాట్లాడి రేణుకకు మెరుగైన వైద్యం అందించాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,వాసు బాబు,సర్పంచ్ కొట్టెం శోభ రాణి,మాజీ సర్పంచ్ మొగిలిపల్లి నర్సింహారావు ,కొండేరు రాము తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ టీచర్ మంజుల

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం బీక్యాతండా గ్రామానికి చెందిన మాలోతు మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైంది. శనివారం.. భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును మాలోతు మంజుల పొందింది. ఈ సందర్భంగా.. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకుంది. జిల్లావ్యాప్తంగా.. 12 మంది ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డులకు ఎంపిక కాగా, కామేపల్లి ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో స్కూల్ అసిస్టెంట్ గా (సోషల్ ) విధులు నిర్వహిస్తున్న.. మాలోతు మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు కు ఎంపిక కావడం పట్ల కామేపల్లి, కారేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## యూరియా పంపిణీని తనిఖీ చేసిన అధికారులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో యూరియా పంపిణిని తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. మండలంలో సోసైటీ ఆధ్వర్యంలోని కొమ్ముగూడెం, మాణిక్యారం, గేటుకారేపల్లి ఎరువుల విక్రయ కేంద్రాలలో యూరియా పంపిణి నిర్వహిస్తున్నారు. ఆ కేంద్రాలలోని పంపిణిని తహసీల్దార్, ఎంపీడీవో లు తనిఖీ చేశారు. కేంద్రాలకు యూరియా కు వచ్చిన రైతులకు సౌకర్యాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఏ పంటలకు యూరియా వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని, అందరికి అందుబాటులో ఉందన్నారు. సోసైటీ ఆధ్వర్యంలోని 6 సేల్ పాయింట్ల తో పాటు రైతు ఆగ్రోస్, గోమోర్ సెంటర్లతో పాటు ప్రయివేటు షాపులలో అందుబాటులు ఉంచుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో వెంట ఏవో బీ.అశోక్ కుమార్, ఆర్ఐ జగదీశ్, ఏఈవో లు నరేష్, మహేష్, చంద్రకళ, ప్రమిళ, మున్ని పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఫారెస్ట్ అధికారులు

**రూ.3.51 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టుబడిన వైనం**

**ఏసీబీ రైడ్స్ తో అటవీ శాఖలో కలకలం**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఉన్న తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్(టీఎఫ్ఎసీ) కార్యాలయంలో పనిచేస్తున్న ఫారెస్ట్ అధికారులు ఏసీబీ ట్రాప్ లో చిక్కుకున్నారు. ఈ శాఖలో విధులు నిర్వహిస్తున్న తాడి రాజేందర్ కుమార్, తాటి శ్రావణిలు జామాయిల్ కర్ర కోత విషయంలో ఒక కాంట్రాక్టర్ ను లంచంను డిమాండ్ చేశారు. దీంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం కార్యాలయంలో కాంట్రాక్టర్ నుండి అధికారి రూ.3.51 లక్షల లంచం స్వీకరిస్తున్న సమయంలో ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ నేతృత్వంలోని బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఏసీబీ శాఖ దాడులతో అటవీ శాఖలో తీవ్ర కలకలం రేగింది. అంతేకాకుండా ఈ ఘటన భద్రాద్రి జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

# బస్సులకు ఫిట్నెస్ ఉండాలి

* డ్రైవర్లు అనుభవం కలిగి ఉండాలి..
* నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు..
* స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ..
* వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు

**తల్లాడ, మహా:** విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్. వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దినేష్ స్పాట్కస్ లు పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా మూడో రోజు వైరా రావణ యూనిట్ కార్యాలయంలో ఎదుట ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ఇన్ఫోసిమెంట్లో భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్తున్న వాహనాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దినేష్ స్పాట్కస్ లు మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు కార్యాలయం నందు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. శనివారం కార్యాలయం ఎదుట విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల



వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా వసూల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు హోంగార్డు ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ బస్తర్లో భారీ ఎన్కౌంటర్

### 12 మంది మావోయిస్టులు మృతి

**చర్ల, మహా:** ఛత్తీస్ఢ్ బసర్ ప్రాంతంలో సుకుమా జిల్లా కేష్టారం లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. కొంటా కిష్టారం అడవుల్లో జరిగిన ఈ ఎన్కౌంటర్లో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. 12 మంది మావోయిస్టులు మృతి చెందారు కొంటా ఏరియా కమిటీకి చెందిన A.C.M. హితేష్ కూడా ఉన్నారు కొంటా ఏరియా కమిటీ సభ్యులు ఒక్కరు కూడా మిగలలేదు.కమిటీ సభ్యులందరూ చనిపోయారు. వీరి వద్ద నుండి అధునాతన ఆయుధాలు స్వాధీనం చేసుకున్న భద్రతాబలగాలు ఘటనా స్థలం నుంచి ఏకె 47 రైఫిల్స్ 3,ఇన్సాస్ ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారని సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చావ్ తెలిపారు.





# సింగరేణి మనుగడకు ‘పీకే ఓసీ’ గని అవసరం

## ఎమ్మెల్యే పాయం విజ్ఞప్తికి స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి

మణుగూరు ప్రాంతంలోని ప్రతిష్టాత్మకమైన పీకే ఓసీ డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ గనిని తెలంగాణ జెన్‌కోకు కాకుండా సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించాల్సిందేనని, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సానుకూలంగా స్పందించారు.ఈ విషయమై శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాసిన లేఖను స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పినపాక నియోజకవర్గ ప్రజల భవిష్యత్తు, సింగరేణి కార్మికుల కుటుంబాల భద్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

మణుగూరు రూరల్, మహా

### సింగరేణి-జెన్‌కో పోటీపై ఆందోళన

మణుగూరు పీకే ఓసీ డీప్ సైడ్ గనిని దక్కించుకోవడానికి సింగరేణి తెలంగాణ జెన్‌కో సంస్థల మధ్య పోటీ నెలకొని ఉందని, దీనిపై జనవరి 6, 2026లోపు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఎమ్మెల్యే తన లేఖలో వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని గనిని సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### సింగరేణికి కేటాయించకపోతే మణుగూరుకు తీవ్ర నష్టం

ఈ గనిని సింగరేణికి కాకుండా జెన్‌కోకు కేటాయిస్తే మణుగూరు ప్రాంతం తీవ్రమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఎమ్మెల్యే పాయం హెచ్చరించారు.

### గని ముఖ్య లక్షణాలు

| | |
|---|---|
| బొగ్గు నిల్వలు: సుమారు 181 మిలియన్ టన్నులు | నాణ్యత: G-8 గ్రేడ్ బొగ్గు |
| లాభాలు: సుమారు రూ.1500 కోట్లు | |
| విస్తీర్ణం: 607 హెక్టార్లు (అటవీ ప్రాంతం) | గని జీవితకాలం: 20 సంవత్సరాలు |

### 2031 నాటికి పీకే ఓసీ–2, 2027 నాటికి ఓసీ–4 గనులు మూతపడే ప్రమాదం

మణుగూరు ప్రాంత అభివృద్ధి పూర్తిగా కుంటుపడే పరిస్థితిసింగరేణి పర్మనెంట్ ఉద్యోగులకు బలవంతపు బదిలీలుసుమారు 1000 మంది కాంట్రాక్ట్ కార్మికులు, 1500 మంది ఓబీ వర్కర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదంబొగ్గు రవాణాపై ఆధారపడ్డ లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్ షెడ్ల నిర్వాహకుల జీవనాధారం దెబ్బతినే పరిస్థితిభూములు, ఇళ్ల ధరలు భారీగా పడిపోవడం ద్వారా ప్రాంత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యే ప్రమాదం

### భట్టి విక్రమార్క హామీ

ఈ అంశంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గ,“పినపాక నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలు, సింగరేణి కార్మికుల కుటుంబాల భవిష్యత్తును ప్రభుత్వం గంభీరంగా పరిగణనలోకి తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పీకే ఓసీ డీప్ సైడ్ గనిని సింగరేణికే కేటాయించేలా పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తాం” అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.